# మనం వరంగల్

ఉమ్మడి జిల్లా అనుబంధం

మంగళవారం, నవంబర్ 28, 2023 | పేజీలు :




## నిండు మనసుతో ఆశీర్వదించండి

# అంకితభావంతో పనిచేస్తా

**-కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర**

**రఘునాథపల్లి, నవంబర్ 27, మనం న్యూస్ :** నన్ను నిండు మనస్సుతో ఆశీర్వదించి అసెంబ్లీకి పంపిస్తే నియోజకవర్గ సమగ్రాభివృద్దే ధ్యేయంగా అంకిత భావంతో పని చేస్తానని కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిర అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రంలో సింగపురం ఇందిర సోమవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. గ్రామా మహిళలు ఇందిర కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సింగపురం ఇందిర మాట్లాడుతూ నియోజకవర్గం నుండి ఇప్పటి వరకు మహిళ ఎమ్మెల్యే కాలేదని, మహిళను ఎమ్మెల్యేగా ఎన్నుకునే అవకాశం నియోజకవర్గం ఓటర్లకు వచ్చినందున ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోని మహిళల శక్తిని నిరూపించుకోవాలన్నారు. స్టేషన్ఘన్పూర్ లో కడియం శ్రీహరి 30 సంవత్సరాల నుండి మంత్రిగా, ఉప ముఖ్యమంత్రిగా, ఎంపీగా, ఎమ్మెల్సీగా ఉండి ఇప్పటి వరకు ప్రజలకు ఒరగబెట్టింది ఏమి లేదని, తనకు ఒక్కసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే అభివృద్ధిని ప్రత్యకంగా చేసి చూపిస్తానని ప్రజలను కోరారు, దళితుడిని సిఎంగా చేస్తానని డోకా చేసి రెండు సార్లు ప్రజలను మాయ మాటాలతో మోసం చేసి సీఎం పదవి చేపట్టిన కేసీఆర్ ను ప్రజలు మూడోసారి నమ్మితే నట్టేట ముంచుతాడని గర్తించాల్సిన అవసరం ఉందన్నారు. దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని చెప్పిన కేసీఆర్ మూడు గుంటల భూమి కుడా ఇవ్వలేదని, తన కూతురు కవిత, కొడుకు కేటీఆర్, అల్లుడు హారీష్ రావుకు మాత్రం కోట్ల రూపాయల విలువైన వందల ఎకరాలను కట్టబెట్టడం ఎంత వరకు సమం జసమో ప్రజలే ఆలోచించుకోని కేసీఆర్ కు అసెంబ్లీ ఎన్నికలలో తగిన గుణ పాఠం చెప్పాలని అన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన మహిళలకు ప్రతి నెల రూ.2 వేల 500, రూ.500లకే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, రైతు భరోసా కింద ప్రతి ఏటా రైతులు, కౌలు రైతులకు రూ.15 వేలు, వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు, ఉచిత విద్యుత్తు. ఇల్లు లేని వారికి ఇళ్ల స్థలాలతో పాటు ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షల ఆర్థిక సాయం. తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, చేయూత పథకం కింద నెలకు రూ.4 వేల ఆసరా పెన్షన్లు. పేద ఆడపిల్లల పెళ్లికి రూ.1.15 లక్షల నగదుతో పాటు తులం బంగారం, రూ.10 లక్షల రాజీవ్ ఆరోగ్య భీమాకు సంబందించిన ఎనిమిది గ్యారెంటీ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన మొదటి రోజు నుండే విజయవంతంగా అమలు చేస్తుందని ప్రజలకు హామీ ఇచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ కు పట్టం కట్టి తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీర్చుకోవాలని ఆమె ప్రజలను కోరారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి,గొంగిడి నర్సింహా రెడ్డి,గాదె మహేందర్ రెడ్డి,మాసంపల్లి లింగజీ,ఎంపిపి మేకల వరలక్ష్మి నరేందర్, మండల అధ్యక్షులు కోళ్ల రవి, స్థానిక ఎంపీటీసీ పెర్నే ఉషరవి, నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షులు నీలం యువరాజ్, నాయకులు మినుముల యాదవ రెడ్డి, మినుముల వెంకట్ రెడ్డి ,కడారి చిన్న నగేష్, కడారి రవి, రంగు రాజు, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఇచ్చిన హామీలను

# దైవ సాక్షిగా అమలు చేస్తా

**-వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి నాయిని రాజేందర్**



**హనుమకొండ, నవంబర్ 27, మనం న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను దైవ సాక్షిగా తప్పకుండ అమలు చేస్తానని వరంగల్ పశ్చిమ నియజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. సోమవారం పద్మాక్షి గుట్ట సమీపంలోని ప్రసన్న ఆంజనేయ స్వామి ఆలయంలో ఆధ్వర్యంలో కాంగ్రెస్ హామీ అఫిడవిట్ కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమకొండ లోని విశాల్ భవన్ లో వరంగల్ పశ్చిమ నియజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ నవంబర్ 30, 2023 న జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం నుండి నేను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నాను. ఈ సందర్భంగా నా నియోజకవర్గ ప్రజలకు ఈ కింది విధంగా ప్రమాణం చేస్తున్నాను. ఎన్నికల్లో గెలిచిన తర్వాత కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను తప్పక అమలు చేస్తానని హామీ ఇచ్చారు, మన నియోజకవర్గ అభివృద్ధి కోసమే పూర్తిగా అంకితమవుతాను. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, వారి అన్ని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తాను. రాష్ట్ర ప్రయోజనాలే పరమావధిగా పనిచేస్తూ, తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడుతాను, నిజాయితీగా నా బాధ్యతలని నిర్వర్తిస్తానని సవినయంగా తెలియజేస్తున్నాను. అవినీతికి ఏమాత్రం తావు లేకుండా, పారదర్శకంగా పనిచేస్తూ, తెలంగాణ ప్రగతి కోసం కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. పైన పేర్కొన్న విషయాలన్నింటికి సదా కట్టుబడి ఉంటానని, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని నడుచుకుంటానని ఈ అఫిడవిట్ తో మీకు హామీ ఇస్తున్నాను అని తెలిపారు. గవర్నమెంట్ ఉద్యోలందరికి పోస్టల్ బ్యాలట్ అవకాశం కల్పించకుండా మోసం చేస్తున్నారు అని తెలిపారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే గా గెలిచినా వెంటనే 6 గ్యారంటీ స్కీం లను వెంటనే అమలు చేస్తానని అన్నారు. కాబట్టి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ -మిగతా 2లో

## స్వేచ్ఛాయుత, ప్రశాంత వాతావరణంలో

# ఎన్నికల నిర్వహణకు అన్ని చర్యలు

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య, సిపి అంబరీష్ కిషోర్ ఝూ
- ఎన్నికల సాధారణ, పోలీస్, వ్యయ పరిశీలకులు ఎస్ షణ్ముగ రాజన్, రాజేష్ కుమార్
- అమిత్ ప్రతాప్ సింగ్‌లతో సమావేశం
- పోలింగ్‌కు 72 గంటలు, 48 గంటల ముందు చర్యలు



**వరంగల్, నవంబర్ 27, మనం న్యూస్ :** స్వేచ్ఛాయుత, ప్రశాంత పారదర్శక, వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అన్ని చర్యలు తీసుకున్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి ప్రావీణ్య, సిపి అంబరీష్ కిషోర్ ఝూ పేర్కొన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వారు ఎన్నికల సాధారణ, పోలీస్, వ్యయ పరిశీలకులు ఎస్ షణ్ముగ రాజన్, రాజేష్ కుమార్, అమిత్ ప్రతాప్ సింగ్ లతో కలసి జిల్లా నోడల్-మిగతా 2లో

## పాలకుర్తి గడ్డమీద

# కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం : ఝాన్సీ రెడ్డి

**పాలకుర్తి/దేవరుప్పుల, నవంబర్ 27, మనం న్యూస్ :** మండలం లోని లకావత్ తండా, పడమటి తండా, సిత్య తండా,లక్ష్మణ్ తండా, ధర్మాపురం, గ్రామాలలో సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఝాన్సీ రెడ్డి పర్యటించారు. గ్రామాలలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొని అనంతరం సభలో మాట్లాడుతూ 9 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో ప్రజలు విసిగిపోయారని ఇక్కడ ప్రాతినిధ్యం వహిస్తున్న ఎర్రబెల్లి దయాకర్ రావు దోచుకుని దాచుకోవడానికి తప్ప ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. నాణ్యతలేని డబల్ బెడ్ రూములు నిర్మించాలని విమర్శించారు.



కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రతి ఒక్కరికి పార్టీలకతీతంగా ఆరు గ్యారెంటీ కార్డులను అమలు చేస్తామన్నారు. రాబోయే 3 రోజులు ప్రతీ కార్యకర్త గ్రామస్థాయి నుండి పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో, టీపీసీసీ కార్యదర్శి డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు పెద్ది కృష్ణమూర్తి గౌడ్, -మిగతా 2లో

## స్వేచ్ఛాయుత, ప్రశాంత వాతావరణంలో

# ఎన్నికల నిర్వహణకు అన్ని చర్యలు

**మొదటి పేజీ తరువాయి....** అధికారులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎన్నికల సంఘం నిబంధనలను మేరకు మాట్లాడుతూ పోలింగు కు 72 గంటలకు ముందు, 48 గంటలకు ముందు నియమావళిని పటిష్టంగా అమలు చేస్తున్నామని, 48 గంటలకు ముందు నుండే 144 సెక్షన్ అమలు ఉంటుందని బహిరంగ సభలపై నిషేధం, 48 గంటల సైలెంట్ పీరియడ్లో టీవీ సోషల్ మీడియా అనుమతులు లేవని అన్నారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ఎంసిసి ఉల్లంఘన జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినట్టు, ఎఫ్ఎస్టి, ఎస్ఎస్టి బృందాలకు తోడుగా ప్రతి మండలంలో ప్రత్యేకంగా క్విక్ రెస్పాన్స్ టీమ్లను నియమించి 24 గంటలు షిఫ్ట్ వారిగా గట్టి నిఘా ఉంచుతూ సంఘటన స్థలానికి 15 నిమిషాల్లో చేరుకుంటారన్నారు. ఫంక్షన్ హాల్స్ లో ఎక్కువగా వివాహాలు జరుగుతున్న దృష్ట్యా నోడల్ అధికారులు పోలీస్ అధికారులు సమన్వయంతో తనిఖీ చేయాలన్నారు. అవసరమైతే లాడ్జింగ్ గెస్ట్ హౌస్ లలో ఎలాంటి మద్యం నిలవ ఉండకుండా తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. వరంగల్ జిల్లా మూడు నియోజకవర్గాల ఎన్నికల విధి నిర్వహణను జిల్లా లో కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షణ చేస్తున్నట్లు చెప్పారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎప్పటికప్పుడు అధికారుల అప్రమత్తం చేస్తూ తగిన సలహాలు సూచనలు అందిస్తున్నామని అన్నారు. ఎన్నికల విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు కల్పిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో 86 రూట్ ల కు 76 సెక్టోరల్ అధికారుల ద్వారా పోలింగ్ బూత్లకు సకాలంలో సామాగ్రి చేరి చేరేలా తీసుకుంటున్నట్లు తెలిపారు. అదేవిధంగా ప్రతి పోలింగ్ కేంద్రంలో దివ్యాంగుల సౌకర్యార్థం వీల్ చైర్లు ఉంచుతూ వారికి సహాయంగా 18 సంవత్సరాల లోపు గల 800 విద్యార్థుల సేవలను వినియోగించు కుంటున్నట్లు తెలిపారు. ఎన్నికల కమిషన్ నిబంధనలో ప్రకారం పోలింగ్ ముగింపు సమయానికి 48 గంటల ముందు నుంచి అనగా నవంబర్ 28 సాయంత్రం 5 నుంచి సైలెంట్ పిరియడ్ నిర్వహించడం కొరకు తగు ఆదేశాల జారీ చేశామని అన్నారు.ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించడం కొరకు అన్ని పోలింగ్ కేంద్రాలలో సీసీ కెమెరాలతో పాటు వెబ్ కాస్టింగ్ మౌలిక వసతులు సిద్ధంగా ఉన్నామని వివరించారు. మూడు నియోజకవర్గాల ప్రశాంత పోలింగ్ నిర్వహణకు 3 ప్రత్యేక కంట్రోల్ రూమ్ ల ద్వారా నిరంతర పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. ఈ నెల 29,30 తేదీలలో అనగా పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు ప్రింట్ మీడియా లో వేసే ప్రకటనలకు ఎంసీఎంసీ (మీడియా సర్టిఫికేట్ అండ్ మానిటరింగ్ కమిటీ) ముందస్తు అనుమతి తప్పనిసరిగా ఉండాలనీ ఆదేశించినట్లు వివరించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ శాంతి భద్రతలను పరిరక్షిస్తూ పటిష్ట బందోబస్తు నడుమ ఎన్నికల నిర్వహణకు పోలీస్ యంత్రాంగం సన్నదంగా ఉందని అన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. కేంద్ర పోలీస్ అదనపు 8 కేంద్ర బృందాల బలగాలతో పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నామని అన్నారు. దీనికి తోడుగా ఇంటర్సెప్టర్, బ్లూ కోర్ట్ వాహనాల ద్వారా జిల్లావ్యాప్తంగా అనునిత్యం నిఘా ఉంచుతున్నట్లు సిపి తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఈస్ట్ రిటర్నింగ్ అధికారి రిజ్వాన్ భాషా షేక్, వర్ధన్నపేట రిటర్నింగ్ అధికారి అశ్విని తానాజీ వాకాడే, నర్సంపేట రిటర్నింగ్ అధికారి ఆర్డీవో కృష్ణవేణి సంబంధిత జిల్లా నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### పాలకుర్తి గడ్డమీద

## కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం : ఝాన్సీ రెడ్డి

**మొదటి పేజీ తరువాయి...** ఎస్టి సెల్ మండల అధ్యక్షులు భూక్య సజ్జన్ నాయక్, మండల నాయకులు ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్విని రెడ్డిని గెలిపించాలని గడప గడపకు ప్రచారం**

**పాలకుర్తి :** మండలంలోని రాఘవపూర్, అయ్యాంగారిపల్లి, పెద్దతండా, బొమ్మెర గ్రామలలో సోమవారం గడపగడపకు కాంగ్రెస్ పల్లె పల్లెకు యశస్విని రెడ్డి సోమవారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యషస్విని రెడ్డి ప్రచారం ఘన స్వాగతం పలికిన గ్రామల ప్రజలు. ఈ సందర్భంగా యశస్విని రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు నన్ను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించాలని, నా కుటుంబం అభివృద్ధి లాగ నియోజకవర్గ అభివృద్ధికి పాటు పడతానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి స్వాష్టంగా ఉన్నాయని బిఆర్ఎస్ పార్టీ మోసపూరితమ్మ మాటలు మాట్లాడుతుం వారు ఆస్తులు సంపాదించుకున్నారని, ప్రజలతో ఎన్నుకోబడిన నాయకులు వారి ఆస్తులు పెంచుకున్నారని ప్రజా సేవలు చేయలేదని విమర్శించారు. తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ రుణం తీర్చుకోడానికి చేతి గుర్తుకు ఓటేసి నన్ను గెలిపించాలని తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమాలలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, జలగం కుమారు, సర్పంచ్ నాగభూషణం, వెంకట్ నారాయణ, చిలువేరి కృష్ణమూర్తి, ఆది నారాయణ, పసులాది యాక సోమయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



**శ్రీనగర్ కాలనీ, మనం న్యూస్ : నాగిరెడ్డిపల్లిలో ఇంటింటి ప్రచారంలో భాగంగా మానాన్న నాగిరెడ్డి, అమ్మ శారదలను కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తూంకుంట నర్సారెడ్డిని గెలిపించాల్సిందిగా భవానిరెడ్డి కోరారు.**

# అధికారంలోకి రాగానే సంక్షేమ పథకాల అమలు



**లింగాల ఘనపూర్, మనం న్యూస్ :** మండలం పరిధిలోని వడిచేర్ల నేలపోగుల గ్రామలలో గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో స్థానిక ప్రజానీకానికి ఆనాడు కాంగ్రెస్ పార్టీ హయాంలో అధికారంలో ఉన్నప్పుడు దళిత గిరిజన బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలలో పెద్దపీట వేసినట్లే రానున్న రోజులలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సంక్షేమ పథకాలకు అమలు చేస్తామని స్టేషన్ ఘన్పూర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి సింగపురం ఇందిర గ్రామస్తులకు తెలియజేశారు. సోనియా గాంధీ ప్రకటించిన 8 గ్యారెంటీలు గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి రాగానే అమలయ్యే సంక్షేమ పథకాలను, ప్రజలకు వివరించారు. 1. మహాలక్ష్మిమహిళలకు ప్రతి నెల రూ. 2,500,రూ. 500 కే గ్యాస్ సిలిండర్,ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం. 2. రైతు భరోసా ప్రతి ఏటా రైతులు, కౌలు రైతులకు రూ. 15,000,వ్యవసాయ కూలీలకు రూ. 12,000,వరి పంటకు రూ. 500 బోనస్. 3 గృహ జ్యోతి ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్. 4. ఇందిరమ్మ ఇండ్లుఇల్లు లేని వారికి ఇంటి స్థలం రూ. 5 లక్షలు,ఉద్యమకారులకు 250 చ.గ ఇంటి స్థలం. 5. యువ వికాసంవిద్యార్థులకు రూ. 5 లక్షల విద్యా భరోసా కార్డు,ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషన్ స్కూల్స్. 6. చేయూత రూ. 4,000 నెలవారీ పింఛను,రూ. 10 లక్షల రాజీవ్ ఆరోగ్య భీమా. 7.రైతు రుణమాఫీ 8.ప్రతి ఆడబిడ్డ పెండ్లికి లక్ష రూపాయలు మరియు తులం బంగారం రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఇచ్చిన హామీలను..

**మొదటి పేజీ తరువాయి....** కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అన్నారు. నగరంలో మూడుచోట్ల ఫ్లైఓవర్లు అభివృద్ధి ప్రతిపాదనలలో ఫ్లైఓవర్ల ఊసే లేదు. మీరు మర్చిపోయి ఉండవచ్చు. వరంగల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేస్తామన్నారు. పేదలకు 120 గజాల ఇళ్ళ పట్టాలెక్కడ ? నగరంలో నడిబొడ్డున నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు ఏళ్ళు గడుస్తున్నా, శిథిలమవుతున్నా పేద వారికి కేటాయించలేదు మా బూత్ ఏజెంట్ లను, డివిజన్ ప్రెసిడెంట్ లను అధికార పార్టీ నాయకులు ఇబ్బందులను, దాడిలు భయభ్రాంతులకు గురిచేస్తున్నారు మా ఏ ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పైన మళ్లీ దాడి జరిగితే ఊరుకునే ప్రసక్తే లేదు. ఎమ్మెల్యే 20 ఏళ్లలో చేయలేని అభివృద్ధి గెలిచిన తర్వాత ఐదు సంవత్సరాలలో చేసి చూపిస్తా. ప్రజాస్వామ్యాన్ని అపహాసం చేస్తున్నారన్నారు. మీరు ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటైనా నెరవేర్చారా ?మీరన్నట్లుగా గ్రేటర్ అభివృద్ధికి ప్రత్యేక అథారిటి ఏర్పాటు చేశారా ?ఆధునిక మార్కెట్లు, విశాలమైన రోడ్లు, 50 వేల జనాభాకు ఒక కమ్యూనిటీ హాల్, పార్కులు, ఎక్కడ ?మాస్టర్ ప్లాన్ లేని నగరం ఎక్కడైనా ఉందా ?వడ్డేపల్లి చెరువు పై కాకతీయ మిషన్ పైలాన్ ఏది..?జాతీయ స్థాయిలో కాకతీయ ఉత్సవాలు జరిపిస్తున్నారా..?మాజీ డిసిసిబి ఛైర్మన్ జంగా రాఘవ రెడ్డి మాట్లాడుతూ నవంబర్ 30 న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయిని రాజేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుంది, ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారు, 9 సంవత్సరాలు అధికారంలో ఉన్న, ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఇచ్చిన హామీలు ఎందుకు నెరవేర్చలేదు, ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలను ఎందుకు భర్తీ చేయలేదు, కాంగ్రెస్ పార్టీ గతంలో ఇచ్చిన హామీలు నెరవేర్చింది, ప్రజలకు అందాయి, ప్రజాస్వామ్యం కోసం నడిచే పార్టీ కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ తప్పకుండా అధికారంలోకి వస్తుంది, 6 గ్యారంటీలను అమలు చేస్తామన్నారు, అధికార పార్టీ బెదిరింపులకు భయపడేది లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి రవీంద్ర ఉత్తం రావు దాల్వి, వరంగల్ వెస్ట్ ఇంచార్జి సంజయ్ జాగీర్దార్, అస్సాం ఎం.ఎల్.ఏ. రికుబుద్దిన్, డిసిసిబి మాజీ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి, కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, జక్కుల రవీందర్ యాదవ్, పోతుల శ్రీమాన్, సయ్యద్ విజయశ్రీ రజాలి, టిపిసిసి అసెంబ్లి ఇంచార్జ్ సంగీత, సీనియర్ నాయకులు జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు, డివిజన్ అద్యక్షులు. యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్యుఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణలో సెక్టోరల్ అధికారుల పాత్ర కీలకం

**- ఎన్నికల అధికారిణి, కలెక్టర్ పి ప్రావీణ్య**




**వరంగల్, నవంబర్ 27, మనం న్యూస్ :** ఎన్నికల నిర్వహణలో సెక్టోరల్ అధికారుల పాత్ర కీలకమైనదని జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. సోమవారం ఎల్బి కళాశాలలోని ఆడిటోరియంలో ఆర్ఓ లు షేక్ రిజవాన్ బాషా, అశ్వినీ తానాజి వాఖేడే, కృష్ణవేణి లతో కలసి సెక్టోరల్ అధికారులకు ఎన్నికల పోలింగ్ ప్రక్రియపై కలెక్టర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సెక్టోరల్ అధికారులు ఎన్నికల ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. శిక్షణ సామగ్రి, పోలింగ్ కు ముందు, తర్వాత, డిస్ట్రిబ్యూటర్, రిసెప్షన్ సెంటర్లలో చేయాల్సిన, చేయకూడని, చెక్ లిస్ట్, హ్యాండ్ బుక్‌లు పంపిణీ చేశామన్నారు. ఎన్నికలు సజావుగా నిర్వహించడంలో సెక్టోరల్ అధికారుల భూమిక చాలా ముఖ్యమని అన్నారు. సెక్టోరల్ అధికారులు పోలింగ్ స్టేషన్లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. కనీసం మూడు సార్లు ప్రతి పోలింగ్ స్టేషన్ వెళ్లి మౌలిక సదుపాయాలు చూసుకోవాలన్నారు. తమ తమ పరిధిలోని ప్రతి పోలింగ్ స్టేషన్‌లో వెబ్ కాస్టింగ్, పోలింగ్ స్టేషన్ నంబర్ పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు, పోలింగ్ సిబ్బందికి కనీస వసతుల కల్పన విద్యుత్తు, మంచినీటి, ఫర్నిచర్, టాయిలెట్స్, పోలింగ్ స్టేషన్ లలో సైనేజ్ లు, వీల్ చైర్లు మంగళవారం సాయంత్రం కల్లా కల్పన ఉండేలా చూసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో వసతులు, భోజన ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయాల్సిన బాధ్యత మండల ప్రత్యేక అధికారులదని అన్నారు. ప్రతి సెక్టోరల్ అధికారికి 10 నుండి 15 పోలింగ్ స్టేషన్లు కేటాయించామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో కనీస వసతులు ఉన్నట్లు ధృవీకరణ పత్రం సమర్పించాలన్నారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పోలింగ్ స్టేషన్లలో ఎలాంటి రాతలు ఉండకూడదని, 100 మీటర్ల పరిధిలో రాజకీయ పార్టీలకు సంబంధించిన ఎలాంటి పోస్టర్లు, సామగ్రి ఉండకుండా పర్యవేక్షించుకోవాలన్నారు. డిస్ట్రిబ్యూటర్ సెంటర్ లో సెక్టార్ కు చెందిన పోలింగ్ కేంద్రాల వారీగా పోలింగ్ అధికారులకు సామగ్రి పంపిణీ, సెక్యూర్టీతో ఈవిఎం లు, వివి ఫ్యాట్ లు జరిగి కేటాయించిన వాహనాల్లో ఆయా పోలింగ్ కేంద్రాలకు సకాలంలో చేరాలని తెలిపారు. పోలింగ్ రోజు 30 న ఉదయం 4 గంటలకు ఈవిఎం, విసి ఫ్యాట్ లు ఆయా పోలింగ్ స్టేషన్లకు చేరాలని, ఉదయం 5.30 గంటలకు మాక్ పోల్ ప్రారంభం కావాలని తెలిపారు. మాస్టర్ శిక్షకులు కృష్ణా రెడ్డి ఎన్నికల ప్రక్రియపై, పోలింగ్‌కు ముందు, పోలింగ్ సందర్భంలో, పోలింగ్ తర్వాత చేయాల్సిన విధుల గురించి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సెక్టోరల్ అధికారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వాసుచంద్ర, జిల్లా ఎన్నికల నోడల్ అధికారులు డీఆర్డీఓ సంపత్ రావు,వాసంతి, బాలకృష్ణ, సెక్టోరల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పల్లా గెలుపు ఖాయం

**-బీఆర్ఎస్ తోనే అభివృద్ధి**

**-పార్టీలో చేరిన రజక సంఘం నాయకులు**



**నర్మెట్ట, నవంబర్ 27, మనం న్యూస్ :** ముఖ్యమంత్రి కెసిఆర్ సారథ్యంలోని బీఆర్ఎస్ తోనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమని పల్లా రాజేశ్వర్ రెడ్డి గెలుపు ఖాయమని రాష్ట్ర నాయకుడు పిఎసిఎస్ మాజీ చైర్మన్ ఇమ్మడి శ్రీనివాస్ రెడ్డి పార్టీ మండల శాఖ అధ్యక్షుడు సురేష్ జెడ్పి కోఆప్షన్ ఎండి గౌస్ ఉమ్మడి మండలాల కన్వీనర్ పెద్ది రాజిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని రజక కమ్యూనిటీ భవనంలో సంఘం నాయకులు ఇంటింటి ప్రచారంలో భాగంగా పలు గ్రామాలకు చెందిన సుమారు 50 మంది ఇతర పార్టీలకు చెందిన నాయకులు సోమవారం బీఆర్ఎస్ లో చేరిన సందర్భంగా వారు మాట్లాడారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల మాట అటు ఉంచితే ఆరు నెలల్లో ముఖ్యమంత్రులు మారడం ఖాయమని అభివృద్ధి గంగలో కలుస్తుందని అన్నారు. రైతుల నోటి కాడి బుక్క రైతుబంధును అడ్డుకున్న ఘనత కాంగ్రెస్ కే దక్కిందని కాంగ్రెస్ కు ఓటు వేస్తే పతకాలని ఆగం అయిపోతాయని అన్నారు. కాంగ్రెస్ వాళ్ళ మాయమాటలకు మోసపోవద్దని మూడవసారి బీఆర్ఎస్ గెలిపించి కేసీఆర్ ను హైట్రిక్ ముఖ్యమంత్రిని చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజ్ఞాపూర్ అంజయ్య, సంపత్, పాపయ్య, తిరుపతి, ఆంజనేయులు, కనకయ్య, యాదగిరి, నరసింహులు, శ్రీను, మల్లేష్, ప్రవీణ్, రమేష్, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లా రాజేశ్వర్ రెడ్డి గెలవాలని పూజలు



**బచ్చన్నపేట, నవంబర్ 27, మనం న్యూస్ :** పల్లా రాజేశ్వర్ రెడ్డి గెలవాలని పూజలు నిర్వహించారు బచ్చన్నపేట మండలంలోని సాల్వపూర్ గ్రామ బిఆర్ఎస్ కార్యకర్తలు. సోమవారం జనగామ బిఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి భారీ మెజారిటీతో గెలవాలని సాల్వపూర్ గ్రామ సర్పంచ్ కీసర బాగులు ఆధ్వర్యంలో కొండపోచమ్మ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. కేసీఆర్ ను హాట్రిక్ సిఎం గా చూడాలన్నదే మా కోరిక అన్నారు. ఈ కార్యక్రమంలో కీసర ఆంజనేయులు కీసరి కృష్ణ తన్నీరు వెంకటేష్ వరిమడ్ల మహేష్, బోయిని సంతోష్ మొదలగు వారు పాల్గొన్నారు,

## సిఆర్పిఎఫ్, టీఎస్ఎస్పి జవాన్ల ఫ్లాగ్ మార్చ్



**మొగుళ్ళపల్లి, నవంబర్ 27, మనం న్యూస్ :** ఈనెల 30 న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు హక్కు నిర్భయంగా వినియోగించుకోవాలని స్థానిక ఎస్సై జాడి శ్రీధర్ అన్నారు. మండలంలోని పిడిసిల్ల, మొట్లపల్లి, మెట్టుపల్లి గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్ ఏరియా డామినేషన్ నిర్వహించారు, సిఆర్పిఎఫ్, టిఎస్-ఎస్పి కేంద్ర బలగాలతో ప్రధాన రహదారుల వెంట కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై జాడి శ్రీధర్ మాట్లాడుతూ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలవేళ ఓటర్లందరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఎవరైనా ఎన్నికల ఉల్లంఘనకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని అయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ సిఐ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వడ్డెరుల ఆత్మగౌరవం బిఆర్ఎస్ లక్ష్యం




**బచ్చన్నపేట, నవంబర్ 27, మనం న్యూస్ :** పల్లా రాజేశ్వర్ రెడ్డి వడ్డెరుల ఆత్మ గౌరవం పెంచేది బిఆర్ఎస్ ప్రభుత్వమే అని జనగామ నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని శ్రీనిధి గార్డెన్ లో జనగామ నియోజకవర్గ వడ్డెరుల ఆత్మీయ సమ్మేళన సభ బచ్చన్నపేట మండల వడ్డెర సంఘం అధ్యక్షులు శివరాత్రి రాజు ఆధ్వర్యంలో నిర్వహించగా పల్లా రాజేశ్వర్ రెడ్డి ఓట్లు అర్జించ రావడం జరిగింది. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ జనగామ జిల్లా కేంద్రంలో వడ్డెరుల ఆత్మగౌరవ భవనం ఏర్పాటుకు మూడేకరాల స్థలం కేటాయించామన్నారు. 50 యేండ్ల పైబడిన వారికీ ఫించిన్ లు మరియు భూమి వున్న మండల కేంద్రాల్లో కమ్యూనిటీ భవనాలు నిర్మాణంకు నా సిడిపి నుండి నిధులు మంజూరు చేయిస్తానన్నారు. మీకు హక్కుగా గురుకులాల్లో సీట్లు ఇప్పించే బాధ్యత నాది అన్నారు. క్వారీలు, బండలపై రిజర్వేషన్ లు కల్పిస్తామన్నారు. జనగామ నియోజకవర్గంలో సీఎం కెసిఆర్ 3 వేలు ఇండ్లు ఇచ్చారు. దశలవారీగా బీసీ బంధు ఇస్తాం, కార్ గుర్తుకు ఓటు వేస్తేనే రూ 2 వేలు పింఛన్ ను 5 వేలు పెంచబోతున్నారు. సౌభాగ్యలక్ష్మి పథకం కింద 18 ఏళ్లు నిండిన వారందరికీ రూ. 3 వేల పింఛన్ ఇస్తారు..వచ్చే నెల నుంచి రూ. 4 వందలకే కే గ్యాస్ బండ వస్తుంది. ఇలా పింఛన్, గ్యాస్ , సన్నబియ్యం అన్నీ ఇస్తాడనన్నారు. రేషన్ కార్డు పట్టుకుని నీలిమా హాస్పిటల్ కు వెళ్తే పైసా ఖర్చు లేకుండా అక్కడ వైద్యం ఉచితంగా అందిస్తా.. అవసరమైతే ఉచితంగా ఆపరేషన్లు కూడా చేయిస్తానని అన్నారు. మీ కులస్తులంతా నన్ను ఆశీర్వదించి ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర వడ్డెర సంఘం అధ్యక్షులు ఐలమల్లయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాత్రి కవిత రాజనర్సు, వైస్ అధ్యక్షులు గొలుసుల రాజు , బోదాసు నరసింహ, గొలుసుల ఎల్లయ్య, శివరాత్రి బాలరాజు, జనగామ నియోజకవర్గ అధ్యక్షులు సంపత్, గొలుసుల సాంబరాజు, ప్రతాప్, దండ్ల వెంకటేష్, దండ్ల శ్రీశైలం ఎనమిది మండలాల అధ్యక్షులు ఉపాధ్యక్షులు, మండల ఉపాధ్యక్షులు కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# ఆరూరి రమేష్‌కు మద్దతు ప్రకటించిన గౌడ సంఘాల జేఏసీ



**హసన్‌పర్తి, నవంబర్ 27, మనం న్యూస్ :** వర్ధన్నపేట నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరూరి రమేష్ కు గౌడ సంఘటన జేఏసీ మద్దతు ప్రకటించింది. సోమవారం హసన్‌పర్తి మండల కేంద్రంలోని ఎల్లమ్మ గుడి ఆవరణంలో గౌడ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ సంఘాల జేఏసీ కన్వీనర్ చిర్ర రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో గీత కార్మికుల శిస్తును రద్దు చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీ ఇదేనా అని తెలిపారు. వర్ధన్నపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆరూరి రమేష్ కు గౌడ సంఘం జెఏసి ఆధ్వర్యంలో సంపూర్ణంగా మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో గౌడ కులస్తులు 36 వేలకు పైగా ఉన్నారని తెలిపారు. వీరంతా ఆరూరి రమేష్ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జనగం శ్రీనివాస గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో గీత కార్మికులు 100 సంవత్సరాల నుండి ప్రభుత్వాన్ని కడుతున్న చెట్టు పన్నులు రకం పూర్తిగా రద్దు చేసిన గత బిఆర్ఎస్ పార్టీ దేనిని తెలిపారు. గీత కార్మికులు ప్రమాదవశాత్తు చెట్టిపై నుండి పడి మరణిస్తే ఎక్స్‌గ్రేషియా 2 లక్షల నుండి 5 లక్షల వరకు బిఆర్ఎస్ పార్టీ పెంచిందని తెలిపారు. తక్షణ సహాయం కింద 25 వేల రూపాయలు ఇస్తుందని అన్నారు. వైన్ షాప్ టెండర్లలో గౌడ కులస్తులకు 15 శాతం రిజర్వేషన్ పెంచిన ఘనత కెసిఆర్ ధని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘాల జేఏసీ అడ్వైజర్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, గౌడ సంఘాల జేఏసీ జిల్లా నాయకులు అటికం రవీందర్ గౌడ్, దేశిని రమేష్ గౌడ్, ఏరుకొండ రమేష్ గౌడ్, వల్లాల గణేష్ గౌడ్ ,వల్లాల గంగాధర్ గౌడ్, వల్లాల యాదగిరి గౌడ్, ధోనికల సారంగపాణి గౌడ్, బోనగాని రఘు గౌడ్, వాళ్లల సాంబయ్య గౌడ్, మెరుగు రవీందర్ గౌడ్, బోనగాని కుమార్ గౌడ్, సాంబయ్య గౌడ్ ,రమేష్ గౌడ్, మడ్డి శ్రీనివాస్ గౌడ్ పేదలు పాల్గొన్నారు.

# కష్టజీవులకష్టాలను తీర్చేందుకు ఎర్రజెండాను గెలిపించుకోవాలి

**-సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ అభ్యర్థి మామిండ్ల రమేష్ రాజా**



**పాలకుర్తి, నవంబరు 27, మనం న్యూస్ :** కష్టజీవుల కష్టాలను తీర్చేందుకు ఎర్రజెండాను గెలిపించుకోవాలని, మూడు నక్షత్రాల జెండాకు ఓటేసి మామిండ్ల రమేష్ రాజాను గెలిపించాలని సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ పార్టీ రాష్ట్ర నాయకులు లోకం భాస్కర్ రావు తెలిపారు. సోమవారం నియోజకవర్గ కేంద్రంలో ప్రధాన వీధుల గుండా వివిధ షాపుల యజమానులను, స్థానికులను, ఓటర్లను ఆ పార్టీ అభ్యర్థి, రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా తో కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా భాస్కర్ రావు మాట్లాడుతూ సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ పేద ప్రజల కోసం పనిచేస్తుందని, సమ సమాజ స్థాపన లక్ష్యంగా ఎర్రజెండా రాజ్యం కోసం ఉన్నతమైన ఆశయం కోసం పనిచేస్తూ కష్టజీవుల కష్టాలను తీర్చే పార్టీగా లిబరేషన్ పార్టీ ముందుకు పోతుందన్నారు. నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం సామాజిక న్యాయం కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు అనంతోజు రజిత, నియోజకవర్గ ఇన్చార్జి జీడి సోమయ్య, ప్రజా సంఘాల నాయకుడు నాగరాజు, శోభన్, రాజు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## కడియం గెలుపుకై ఇంటింటి ప్రచారం

### -ఈవీఎం నమూనా చూపుతున్న జిల్లా నాయకులు గూడ కిరణ్



**రఘునాథపల్లి, నవంబర్ 27, మనం న్యూస్ :** స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి గెలుపు ఖాయమని బిఆర్ఎస్ జిల్లా నాయకులు గూడ కిరణ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి కారు గుర్తుకు ఓటు వేయాలని ఈవీఎం నామూనా చూపిస్తా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గూడ కిరణ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ హాయంలో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రతీ కుటుంబానికి అందుతున్నాయని అన్నారు. ఎన్నికల కోసం వచ్చే ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులకు గుణపాఠం చెప్పి అభివృద్ధి కోసం కడియం శ్రీహరిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇమ్మడిశెట్టి రఘురామ్, కరీంకొండ వెంకటేష్, గందె రాజు, బిర్రు ఆంజనేయులు, పసులది మహేందర్, కడారి శ్రీను నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చర్మకారులను ఆదుకోవాలి



**స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 27, మనం న్యూస్ :** రెక్కాడితే డొక్కాడని చర్మకారులను అన్నివిధాలుగా ఆదుకోవాలని తెలంగాణ చర్మకారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాదె కుమారస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం డివిజన్ కేంద్రంలోని బస్టాండు సమీప అంబేద్కర్ సెంటర్లో చెప్పులు, బూట్లు పాలిష్ చేస్తూ నిరసన తెలిపారు. అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కుమారస్వామి మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు, నేతలు మారినా చర్మకారుల బతుకులు మారడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. డివిజన్ పరిధిలోని నమిలిగొండ శివారులో అసంపూర్తిగా ఉన్న లెదర్ ఫ్యాక్టరీని ఆధునీకరణ చేసి ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. వయస్సుతో నిమిత్తం లేకుండా నెలకు 5వేల పింఛన్, ఉచిత విద్య, వైద్యం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్మకారుల సంఘం నేతలు అనంతపురం చంద్రమౌళి, జీడి యాకయ్య, సోంపల్లి శ్రీను, అరుణ్, గాదె ఈశ్వరయ్య, సుధారాణి, ఇమ్మడి స్వరూప, ఆరూరి జయ, హైమావతి, దేవరకొండ అరుణ తదితరులు పాల్గొన్నారు.

## లెనిన్ నగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నరేందర్



**వరంగల్ టౌన్, నవంబర్ 27, మనం న్యూస్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్ నియోజకవర్గంలోని 42వ డివిజన్ లెనిన్ నగర్ గుడిసె ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, లెనిన్ నగర్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో కాలనీలలో తిరుగుతూ ప్రభుత్వ పథకాలను వివరిస్తూ ఓరుగల్లు తూర్పున జరిగిన అభివృద్ధిని ఎన్నికల అనంతరం తాను నెలకొల్పబోయే కంపెనీలు ఉపాధి కల్పన కేసీఆర్ మేనిఫెస్టో ప్రజలకు వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ తోపాటు లేనిన్ నగర్ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు భోగి సురేష్, లెనిన్ నగర్ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం





### -ఎన్నికల ప్రచారంలో కేఆర్ నాగరాజ్

**హసన్‌పర్తి, నవంబర్ 27, మనం న్యూస్ :** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని వర్ధన్నపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్ నాగరాజు అన్నారు. సోమవారం అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 65వ డివిజన్ 66వ డివిజన్ చింతగట్టు ,హసన్ పర్తి గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్ నాగరాజు కు ఆయా గ్రామాలలో ప్రజలు కోలాటాలు ,బోనాలు ,బతుకమ్మలతో పెద్ద ఎత్తున తరలివచ్చి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేఆర్ నాగరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ తెలంగాణ ప్రజల , మహిళల కోసం ముఖ్యంగా ఆరు గ్యారంటీలు ఎంతో మేలు చేస్తాయని తెలిపారు మహిళల కోసం ఉచిత ప్రయాణం, 400 రూపాయలకు గ్యాస్ ,గృహలక్ష్మి కి కింద మహిళలకు 25 వంద రూపాయలు, విద్యార్థులకు పై చదువుల కోసం 5 లక్షల రూపాయలు తదితర ఆర్ గ్యారంటీలను వీటితోపాటు ప్రభుత్వం ఏర్పడగానే నిరుద్యోగుల కోసం రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని తెలిపారు. ముఖ్యంగా నేను రాజకీయాల్లోకి రావడానికి కారణం వ్యక్తిగతంగా సంపాదన కాకుండా ప్రజలకు సేవ చేయడానికి వచ్చినట్లు మాజీ ఎమ్మెల్యే రమేష్ అనకొండ లాగా వందల ఎకరాల భూములు సంపాదించినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే ఎవరెవరు భూములు కోల్పోయారో వారి భూములను తిరిగి ఇప్పించే బాధ్యత నేను తీసుకుంటానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఆరూరి రమేష్ లాగా కమిషన్ల దందా కాకుండా ప్రజల భాగస్వామ్యంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకు వెళ్తానని తెలిపారు . హసన్ పర్తి ఎన్నికల ప్రచారంలో మడిపల్లి, చింతగట్టు, హసన్ పర్తి గ్రామాల లోని బిఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే అభ్యర్థి కే నాగరాజ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు . ఈ ప్రచారంలో వర్ధన్నపేట నియోజకవర్గం కోఆర్డినేటర్ నామిండ్ల శ్రీనివాస్ మండల పార్టీ అధ్యక్షులు పో రెడ్డి మహేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తంగళ్ళపల్లి తిరుపతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బిల్లా ఉదయ్ కుమార్ రెడ్డి, ఏరుకొండ శ్రీనివాస్, ఆరేల్లి వెంకటస్వామి, 66వ డివిజన్ అధ్యక్షులు కాపర్తి కిరణ్ , జన్ను రవీందర్, ఆనంద్, ఎల్ఐసి ఎంకన్న, జార్జ్, స్వామి, రమేష్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## 3వ వార్డులో బీజేపీ పార్టీ ప్రచారం



**వర్ధన్నపేట, నవంబర్ 27, మనం న్యూస్ :** అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా వర్ధన్నపేట నియోజకవర్గ వర్ధన్నపేట మండల కేంద్రం లోని 3వ వార్డు లో గడప గడపకు వెళ్లి భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా కొండేటి శ్రీధర్ కి కమలం పువ్వు గుర్తుకు ఓటేసి వారిని గెలిపించాలని కోరుతూ గడప గడపకు తిరుగుతూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి మెజారిటీ తో గెలిపించాలని కోరడం జరిగింది. ఇందులో భాగంగా, 3 వ వార్డు కౌన్సెలర్ కొండేటి అనిత సత్యం, పట్టణ ఉపాధ్యక్షులు వెలమకాంటి గిరిప్రసాద్, వర్ధన్నపేట సోషల్ మీడియా ఇంచార్జి బాల్లె విక్రమ్, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొండేటి బాబు, శివ, మహేష్, ఎలియా, సిద్ధూ, ఖాలిల్, గణేష్, కొండేటి శ్రీనివాస్, టైసన్, జానీ, అనిల్, దినేష్, కొండేటి అజయ్ కుమార్, రాజేందర్, సుమన్, దయాకర్, కొండేటి నజీర్, కొండేటి రమేష్, భాస్కర్, మనోజ్, భవాని, అభినయ తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టు కదిలికలపై ప్రత్యేక నిఘా

**వాజేడు, నవంబర్ 27, మనం న్యూస్ :** మూడు రోజులలో జరగబోవు అసెంబ్లీ ఎన్నికలను భగ్నం చేయుటకు మావోయిస్టు పార్టీ యాక్షన్ టీం సన్నాహాలు చేస్తుందనే విశ్వసనీయమైనచారంతో తెలంగాణ పోలీస్ ప్రత్యేక భద్రత ఏర్పాట్లతో మావోయిస్టు కదలికలపై నిఘాతో భద్రత కట్టుదిట్టం చేశారు. భూపాలపల్లి, మహబూబాబాద్, వరంగల్, పెద్దపల్లి, డివిజన్ కమిటీ యాక్షన్ టీం సరిహద్దులు దాటుతున్నారని సమాచారంతో ములుగు జిల్లా వాజేడు మండలం పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం చత్తీస్గడ్ సరిహద్దు ప్రాంతాలలో గోదావరి పరివాహ ప్రాంతాలలో ప్రత్యేక డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేసినట్లు పేరూరు స్టేషన్ ఎస్ఐ జీ రమేష్ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా సరిహద్దు గ్రామలో అపరిచితులు సంచరించినట్లయితే శాంతి భద్రతల దృష్ట్యా పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎవరికీ ఆశ్రయము కల్పించవద్దని ప్రజలను కోరారు.

## కాంగ్రెస్ వస్తే కారు చీకట్లే



**మొగుళ్ళపల్లి, నవంబర్ 27, మనం న్యూస్ :** ఎవుసం ఎట్లా చేద్దురా అని ఆవేదన చెందుతున్న రైతులకు, నిరంతర విద్యుత్ ను అందించి, రైతుల శ్రేయస్సుకోసం అహర్నిశలు పాటుపడుతున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీని ప్రజలంతా భారీ మెజార్టీతో గెలిపించాలనే లక్ష్యంతో ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని ఇస్సిపేట గ్రామంలో స్థానిక సర్పంచ్ కొడారి సునీత రమేష్ యాదవ్ నేతృత్వంలో మహిళలు, యువకులు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొడారి సునిత రమేష్ యాదవ్ మాట్లాడుతూ..రాష్ట్రంలో కేసీఆర్ నాయకత్వంలో పనిచేస్తున్న ప్రభుత్వం నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా పేద, బీద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పని చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించి..భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రజలందరూ కంకణ బద్ధులు కావాలని ఆమె పిలుపునిచ్చారు. సబ్బండ వర్గాల అభ్యున్నతే ద్యేయంగా పనిచేస్తున్నా మన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిని గెలిపించేందుకు ప్రతి ఒక్క కార్యకర్త బార్డర్ లో సైనికుని వలె పని చేయాలని ఆమె గడపగడపకు తిరుగుతూ ప్రచారం చేశారు.

# మార్పు రావాలి కాంగ్రెస్ గెలవాలి

**స్థానికేతరుడు వద్దు..... స్థానికుడే ముద్దు**
**- కొమ్మూరి గెలుపు కోసం హైకోర్టు లీగల్ సెల్ న్యాయవాదుల ప్రచారం**
**- నిజాయితీపరుడైన కొమ్మూరికి నిజాయితీగా ఓటేద్దాం**
**-హైకోర్టు లీగల్ సెల్ న్యాయవాదులు**



**జనగామ, నవంబర్ 27, మనం ప్రతినిధి** : నీతికి, నిజాయితీకి మారుపేరు, ప్రాంత సమస్యలు తెలిసిన ప్రాంతీయ వాసుడైన కొమ్మూరి గెలుపు కోసం హైకోర్టు లీగల్ సెల్ ఫోన్ న్యాయవాదులు సోమవారం జనగామ జిల్లా కేంద్రంలో అనంతుల రవీందర్, రాపర్తి వెంకటేష్ గౌడ్ రమేష్ చంద్ర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ 10 సంవత్సరాలుగా జనగామ నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోకపోవడం సిగ్గుచేటుగా ఉందని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం అవతరించిన అనంతరం రాష్ట్రం నలుమూలల కెసిఆర్ కుటుంబం కబ్జాలు చేసి ఎవరికి అందనంత ఆస్తులు సంపాదించుకున్నది కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కక్కించడం ఖాయమని అన్నారు. తెలంగాణ ప్రజలు మార్పు కోసం చూస్తున్నారని , కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం జనగామ నియోజకవర్గ ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు.

**ప్రతాప్ రెడ్డి గెలుపు కోసం నిర్విరామ కృషి చేస్తాం**

కాంగ్రెస్ పార్టీ బలపరిచిన జనగామ అభ్యర్థి కొమ్మూరి ప్రతాపరెడ్డి గెలుపు కోసం నిర్విరామంగా కష్టపడి పనిచేస్తామని, ఎన్నికల ప్రచారంలో భాగంగానే జనగామ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకునేందుకు హైకోర్టు లీగల్ సెల్ న్యాయవాదుల ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించామని అన్నారు.

# బిఆర్ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావుకు ఎన్ఆర్ఐలు మద్దతు



**పాలకుర్తి, నవంబరు 27, మనం న్యూస్** : బిఆర్ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు ను గెలిపించడానికి మేము పూర్తి మద్దతుని ప్రకటిస్తున్నామని ఎన్నారై అనిల్ కుర్మాచలం తెలిపారు. మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అనునిత్యం ప్రజలలో ఉండే ఎర్రబెల్లి దయాకర్ రావు గెలుపు ఖాయమని ఝాన్సీ యశస్విని రెడ్డి డిపాజిట్ గల్లంతవుతుందని అన్నారు. తెలంగాణలో చేసిన కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు అభివృద్ధి పనులు కాంగ్రెస్ హయాంలో జరగలేదని తెలిపారు. నియోజకవర్గం అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలోఎర్రబెల్లి దయాన్న చేసి చూపించారని, అత్యంత వైభవోపేతంగా సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారనీ దయన్న చేసిన అభివృద్ధి పనులే ప్రజల గుండెల్లో చేరగానే ముద్రగా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్నారై లు ఆబోతు మధు యాదవ్, నవీన్ రెడ్డి, రావారపు సతీష్, ఇస్సాంపల్లి రమేష్, లక్ష్మారెడ్డి, ప్రవీణ్ పంతుల, గణేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల వేళ అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించాలి





**వరంగల్, నవంబర్ 27, మనం న్యూస్** : ఎన్నికల వేళ అధికారులు సమన్వయంలో పనిచేస్తూ ఎన్నికలను ప్రశాంతంగా ముగించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులకు సూచించారు. గురువారం రోజున జరిగబోయే శాసన సభ ఎన్నికలను ప్రశాంతంగా జరిగేందుకు గాను పోలీసులు నిర్వర్తించాల్సిన విధులపై వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు చెందిన పోలీసు అధికారులతో వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. డిసిపి లు, ఎసిపి లు, ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్ఐ లు పాల్గొన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఎన్నికల రోజున ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోనేందుకు పతిష్టమైన చర్యలు తీసుకోవాల్సి వుంటుందని, ముఖ్యంగా పోలీస్ అధికారులు ఎన్నికల సామగ్రిని స్ట్రాంగ్ రూంల నుండి ఎన్నికల కేంద్రంలోనికి తరలించడంతో పాటు, ఎన్నికల అనంతరం ఎన్నికల సామగ్రిని తిరిగి స్ట్రాంగ్ రూంలకు సక్రమంగా చేర్చేవరకు ప్రతి పోలీస్ అధికారి అప్రమత్తంగా విధులు నిర్వహించాల్సి వుంటుందని, అలాగే ఎన్నిక రోజు పోలీస్ కేంద్రల్లో ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా సంబంధిత ముందస్తు ప్రణాళికతో విధులు నిర్వహించాలని, ఎన్నికలు సజావుగా జరిగేందుకుగాను పోలీస్ అధికారులు ఎన్నికలు జరిగే ప్రదేశాల్లో ముందస్తు సమచారాన్ని సేకరించాల్సి వుంటుందని. ప్రధానంగా సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి అల్లర్లు సృష్టించే వారిపై నజర్ పెట్టడంతో పాటు శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై ఉక్కుపాదం మోపాలని, అలాగే ఓటర్లను ప్రలోభ పెట్టేవారిపై నిఘా పెట్టాలని, ఎవరైన ఎన్నికల ఉల్లంఘనలకు పాల్పడుతున్నట్లుగా గుర్తిస్తే వాటి సాక్ష్యాధారాలతో సంబంధిత అధికారులకు సమాచారమివ్వాలని, ఎన్నికల ఉల్లంఘనలకు పాల్పడినట్లుగా నిర్ధారణ జరిగితే తక్షణమే కేసులు నమోదు చేయాల్సి వుంటుందని. ముఖ్యంగా ఓటర్లకు భరోసా కలిగించే విధంగా ఎన్నిల విధులను పారదర్శకంగా నిర్వహించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులు సూచించారు. ఈ సమావేశంలో డిసిపి లు రవీందర్, అబ్దుల్ బారీ, సీతారాం అదనపు డిసిపి రాగ్యానాయక్‌తో పాటు ఎసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఎస్ఐ లు పాల్గొన్నారు.

## శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి సన్నిధిలో సామూహిక వ్రతాలు



**చిల్పూర్, నవంబర్ 27, మనం న్యూస్** : మండలం కేంద్రంలోని శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమినీ పురస్కరించుకొని సోమవారం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించారు. ఆలయ అర్చకులు సౌమిత్రి రంగా చార్యులు, బ్రాహ్మణ పల్లి రవీందర్ శర్మ, కృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో ఆలయ కళ్యాణ మండపంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. సాయంత్రం ఆలయంలో అష్టోత్తర దీపారాధన కార్యక్రమం నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారిని లక్ష్మీప్రసన్న, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, కమిటీ సభ్యులు, ఆలయ సిబ్బంది, పరిసర గ్రామాలకు చెందిన భక్త దంపతులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ నుంచి ఎన్నకూస కుమార్ బహిష్కరణ



**చిల్పూర్, నవంబర్ 27, మనం న్యూస్** : సిపిఎం పార్టీ క్రమశిక్షణ ను ఉల్లంఘిస్తున్నందుకు మండలంలోని వెంకటాద్రి పేట గ్రామ ఎంపీటీసీ, సిపిఎం మండల కమిటీ సభ్యుడు ఏన్నకూస కుమారును పార్టీ నుండి బహిష్కరించినట్లు ఆ పార్టీ మండల కార్యదర్శి సాదం రమేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత కొన్ని రోజులుగా సిపిఎం పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉంటూ పార్టీ క్రమశిక్షణకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నాడని అందుకు గాను రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఏన్నకూస కుమారును పార్టీ నుండి బహిష్కరించినట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కాంగ్రెస్ అంటేనే అభివృద్ధి సంక్షేమం నాయిని కే మన ఓటు

**-డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ**



**హనుమకొండ, నవంబర్ 27, మనం న్యూస్** : వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ తూర్పు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కొండా సురేఖ ప్రచారం అనంతరం జిల్లా ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సంక్షేమం అని వరంగల్ లో నాయిని రాజేందర్ రెడ్డి, కొండా సురేఖ భారీ మెజారిటీ తో గెలుస్తారని ధీమా వ్యక్తం చేసారు. 20 సంవత్సరాలనుండి వరంగల్ నగరం అభివృద్ధి నోచుకోలేదని నాయిని గెలిచాక అభివృద్ధి పథంలో నడిపిస్తారని అన్నారు. ఒక్క అవకాశం నాయిని రాజేందర్ రెడ్డి కి ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేసినారు. రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. పేదల కోసం కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇచ్చిందన్నారు. ఓటు కాంగ్రెస్ కి వేసి సోనియా గాంధీ కలలు కన్నా రాష్ట్రాన్ని ఇవ్వాలన్నారు.

# ఆలయాల్లో వైభవంగా కార్తీక పౌర్ణమి పూజలు

**-భక్తులతో ఆలయాల్లో ప్రత్యేక పూజలు**



**రఘునాథపల్లి, నవంబర్ 27, మనం న్యూస్ :** కార్తికపౌర్ణమి పురస్కరించుకొని సోమవారం రఘునాథపల్లి మండలంలోని వివిధ ఆలయాల్లో తెల్లవారుజామున ప్రజలు, భక్తులు ప్రత్యేక పూజలు దీపాలంకరణ చేశారు. రఘునాథపల్లి మండల కేంద్రంలో గల శ్రీ మహాదేవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు. స్వామి వారికి కళ్యాణం, కుంకుమ పూజ తులసి పూజ కార్తీక దీపాలు వెలిగించారు. ఆలయ కమిటీ చైర్మన్ కూరెళ్ళ ఉపేందర్ గుప్తా రేణుక దంపతుల నేతృత్వంలో భక్తులకు ప్రజలకు అన్నదానం ఏర్పాటు చేశారు ఆలయ చుట్టూ విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రతి సంవత్సరం కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆలయ పూజారి పిండిపోలు శ్రీనివాస్ శర్మ. తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ సభ్యురాలు పేర్నే ఉషా రవి దంపతులు, ఎంపీపీ మేకల వరలక్ష్మి నరేందర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్, ప్రముఖ వ్యాపారవేత్తలు కూరెళ్ళ వేద కుమార్ గుప్తా, వినయ్ కుమార్ గుప్తా, కూరెల్ల చిన్న ఉపేందర్ గుప్తా, వైశ్య సంఘం ప్రతినిధులు, మహిళ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అభివృద్ధి బిజెపితోనే సాధ్యం

**-ప్రతి గ్రామం బిజెపి తోనే అభివృద్ధి చెందాయి**
**-పూటకో పార్టీ మారే నాయకుల మాటలు నమ్మొద్దు...**
**-భూపాలపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కీర్తి రెడ్డి**



**టేకుమట్ల, నవంబర్ 27, మనం న్యూస్ :** ఈ నెల 30 న జరిగే తెలంగాణ రాష్ట్ర శాసనసభ సాధారణ ఎన్నికలలో ప్రజలందరూ భారతీయ జనతా పార్టీకి అత్యధిక మెజార్టీని ఇచ్చి ఎన్నుకుంటారని, తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది భారతీయ జనతా పార్టీ ప్రభుత్వమేనని, బీసీ అభ్యర్థిని ముఖ్యమంత్రి చేయడమే బిజెపి లక్ష్యమని బిజెపి భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తి రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. సోమవారం టేకుమట్ల మండల లోని అంకుషాపూర్, సోమనపల్లి, సుబ్బక్కపల్లి భారతీయ జనతా పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తి రెడ్డి ఇంటింటికి తిరుగుతూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తి రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం లోని అంకుషాపూర్, సోమనపల్లి, ఆసిరెడ్డిపల్లి గ్రామాలలో బిజెపి భరోసా యాత్రలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ ఈనెల 30 న జరిగే శాసనసభ సాధారణ ఎన్నికలలో కమలం పువ్వు గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని భూపాలపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తి రెడ్డి ప్రజలను కోరారు. అనంతరం ఆయా గ్రామాలలో చందుపట్ల కీర్తి రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రాబోయేది భారతీయ జనతా పార్టీ ప్రభుత్వమే అని భారతీయ జనతా పార్టీని ఆదరించి గెలిపించాలని చందుపట్ల కీర్తి రెడ్డి అన్నారు. గత ఎన్నికలలో గెలిచిన నాయకులు అనేక పార్టీలు మారుతున్నారని, రాజకీయ నాయకులు పార్టీలు మారుస్తున్నారని పార్టీలు మారే నాయకులను నమ్మి మోసపోతున్నారని, అలాంటి వ్యక్తులను కాకుండా ఒక్కసారి అవకాశం ఇవ్వండి భూపాలపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తామని, పార్టీ మార్చే నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని, పార్టీలు మారే స్వభావం భారతీయ జనతా పార్టీలో కొనసాగే మాకు లేదని పార్టీలు మారుతూ పబ్బం గడిపే నాయకులు కావాలా అభివృద్ధి చేసే నాయకులు కావాలా ప్రజలే నిర్ణయించుకోవాలని, తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రాగానే అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడానికి కృషి చేస్తుందని తెలంగాణ రాష్ట్రంలో అమలులో ఉన్న అనేక సంక్షేమ పథకాలు కేంద్ర కేంద్ర ప్రభుత్వానివే అని బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తి రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు బిక్కినేని సంపత్ రావు, భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు దేశెట్టి గోపాల్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు గుర్రపు నాగరాజు, బండారి సమ్మయ్య, ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ రేణికుంట్ల సంపత్ మాదిగ, బిజెపి నాయకులు ఒజ్జ అజయ్ కుమార్, చిలుక రమేష్, సాద రాజేందర్, దానవేణి కుమార్, సాద సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లా గెలుపు కోసం సతీమణి నీలిమ ప్రచారం



**బచ్చన్నపేట, నవంబర్ 27, మనం న్యూస్ :** జనగామ బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి గెలుపు కొరకు తన సతీమణి ణి నీలిమ సోమవారం పోచన్నపేట లో బీఆర్ఎస్ గ్రామ కమిటీ నాయకులతో కలసి ఇంటింటా తిరుగుతూ విస్తృతంగా ప్రచారం చేశారు. ఇట్టి ప్రచారంలో బాగంగా పల్లా ని గెలిపిస్తే మీకు సంక్షేమ పథకాలతో పాటు ఘట్కేసర్ మా నీలిమ ఆసుపత్రిలో ఉచితంగా వైద్యం అందిస్తామన్నారు. నా పేరిట గల నీలిమ పెద్ద ఆసుపత్రిలో డాక్టర్ మా కొడుకు యే నని ఇది మీకు అదనపు మీకు అవకాశం అన్నారు. నా భర్త ని అధిక మెజారిటీ తో గెలిపించాలని వేడుకున్నారు. ప్రచార కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కంసాని మహేందర్ రెడ్డి , మాజీ అధ్యక్షులు గూడ సిద్ధారెడ్డి, నాయకులు ఫిరోజ్, చింతపండు బాలకృష్ణ, జూకంటి కిష్టయ్య, ఎంపీటీసీ మామిడి అరుణ ఐలయ్య, చందు, సిద్ధార్థ గౌడ్, మద్దికుంట రాధారెడ్డి, పిన్నింటి కావ్యశ్రీ రెడ్డి, గూడ సుజాత, కంసాని మమత, మామిడి లక్ష్మి, దంతూరి బాలమణి, భాస్కర్, వెంకటేష్, తుప్పతి శ్రీనివాస్, మల్లేశం, బాలయ్య, నరసిములు, గులాబీ శ్రేణులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిఆర్పిఎఫ్ బలగాలతో పోలీస్ కవాతు

**-పలు గ్రామాలలో పోలీస్ ఫ్లాగ్ మార్చ్**
**-ఎన్నికల నిర్వహణపై ఎస్సై గట్ల సుధాకర్**



**టేకుమట్ల, నవంబర్ 27, మనం న్యూస్ :** నవంబర్ 30 న జరిగే ఎమ్మెల్యే ఎన్నికల నిర్వహణపై పలు గ్రామాలలో సిఆర్పిఎఫ్ బలగాలతో టేకుమట్ల ఎస్ఐ గట్ల సుధాకర్ ఫ్లాగ్ మార్చ్ చేపట్టారు సోమవారం రోజున జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని అంకుషాపూర్, సోమన్‌పల్లి, సుబ్బక్కపల్లి, గ్రామాలలో సిఆర్పిఎఫ్ బలగాలతో టేకుమట్ల ఎస్సై గట్ల సుధాకర్ పోలీస్ సిబ్బందితో విస్తృత తనిఖీలు నిర్వహించారు. అనంతరం గ్రామ ప్రజలతో ఎస్ఐ గట్ల సుధాకర్ మాట్లాడుతూ నవంబర్ 30 న జరిగే ఎమ్మెల్యే ఎన్నికలను మీ గ్రామంలో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు ప్రతి ఒక్కరు మీకు నచ్చిన వ్యక్తికి ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు ఎవరైనా మిమ్మల్ని ప్రలోభాలకు గురి చేయడం , పోలింగ్ బూతుల వద్ద అవాంఛనీయ సంఘటనలు, అల్లర్లు, జరిగినట్లయితే మాకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ బలగాలతో పాటు టేకుమట్ల ఎస్సై గట్ల సుధాకర్ ఏఎస్ఐ అమరేందర్ రెడ్డి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## రూ 38 వేల 400 విలువ గల బెల్లం, పటిక పట్టివేత

**-చెన్నారావుపేట ఎస్సై తోట మహేందర్**

**చెన్నారావుపేట, నవంబర్ 27, మనం న్యూస్ :** రూ 38 వేల 400 విలువగల బెల్లం, పటికను పట్టుకున్నట్లు చెన్నారావుపేట ఎస్సై తోట మహేందర్ సోమవారం తెలిపారు. మండలంలోని అమీన్‌పేట గ్రామం వద్ద ఎన్నికల్లో భాగంగా వాహనాలను తనిఖీ చేస్తుండగా నర్సంపేట నుండి నెక్కొండ వైపు వైట్ కలర్ టవేరా టిఎస్ ఇటి 6165 నెంబర్ గల వాహనాన్ని ఆపి తనిఖీ చేసే ప్రయత్నం చేయగా డ్రైవర్ వాహనాన్ని వదిలి పారిపోయే ప్రయత్నం చేయగా అతన్ని పట్టుకున్నట్లు తెలిపారు. అనంతరం అతన్ని విచారించగా గూడూరు మండలం చిర్రకుంట తండా బానోతు సురేష్ అని తన వివరాలు తెలిపినట్లు తెలిపారు. వాహనాన్ని తనిఖీ చేయగా 20 పాలిథిన్ సంచుల్లో బెల్లం, రెండు పాలిథిన్ సంచుల్లో పటిక వీటి విలువ సుమారు 38 వేల 400 ఉంటుందని తెలిపారు. పట్టుకున్న బెల్లం, పటికను స్వాధీనం చేసుకొని బానోతు సురేష్ పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మద్యం షాపులను తనిఖీ చేసిన ఎక్సైజ్ శాఖ అధికారులు



**చెన్నారావుపేట, నవంబర్ 27, మనం న్యూస్ :** చెన్నారావుపేట మండల కేంద్రంలోని మద్యం షాపులను ఎక్సైజ్ ఎస్సై రాజేశ్వరి సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మద్యం షాపుల్లో ఉన్న స్టాక్ ను పరిశీలించారు. అదేవిధంగా స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న దృష్ట్యా నేడు మంగళవారం సాయంత్రం నాలుగు గంటల వరకు మద్యం షాపులను మూసివేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ లింగేశ్వర్, కానిస్టేబుల్లు సురేందర్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి మహిళా రైతు ఆత్మహత్య

**టేకుమట్ల, నవంబర్ 27, మనం న్యూస్ :** వ్యవసాయంలో అధిక పెట్టుబడి వల్ల అప్పుల భారంతో ఓ మహిళ రైతు తన వ్యవసాయ భూమిలో పురుగుల మందు తాగి చనిపోయిన సంఘటన జరిగింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం గర్మిళ్లపల్లి గ్రామానికి చెందిన అచ్చ రజిత 41 అనే మహిళ రైతు తనకున్న రెండెకరాల వ్యవసాయ భూమితో పాటు మరి కొంత భూమిని కవులు కు తీసుకొని వ్యవసాయం చేసుకొని ఉండగా పెట్టుబడికి చేసిన అప్పులు పెరిగిపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురై పంటచేనులోనే పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించింది. గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో కుటుంబ సభ్యులు చిట్యాల సివిల్ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం కు తరలించగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందింది. కాగా మృతురాలి కుమారుడు వినయ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు పోలీసులు.

## భారత యువజన చైతన్య పార్టీ అభ్యర్థి పర్వత సతీష్‌కుమార్ ప్రచారంలో భాగంగా రోడ్ షో




**జనగామ టౌన్, నవంబర్ 27, మనం న్యూస్ :** జనగాం నియోజకవర్గంలోని భారత యువజన చైతన్య పార్టీ అభ్యర్థి పర్వత సతీష్ కుమార్ ప్రచారంలో భాగంగా రోడ్ షో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జనగామ నుంచి మొదలుకొని నర్మెట్ట, తరిగొప్పుల, మద్దూరు, బచ్చన్నపేట, చేర్యాల మండల రోడ్‌షో కార్యక్రమంలో ఉస్మానియా ప్రొఫెసర్ సామాజిక న్యాయ సేవ చేసి చైర్మన్ యాదవ్, హిందూ బీసీ మహాసభ అధ్యక్షులు భక్తుల సిద్దేశ్వర, మహేష్ గౌడ్ పాల్గొని మద్దతు తెలియడం జరిగింది ప్రతి మండల పరిధిలోని ఓటర్ మహాశయులంతా కూడా బీసీ వాదాన్ని బలపరుస్తున్నామని బీసీనే ఈ నియోజకవర్గం నుంచి గెలుపుకు కృషి చేస్తామని తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో హరిప్రసాద్, గాయని పల్లె కోయిలమ్మ, రాజేశ్వరి, తమ్ముడు డబ్బు రాము, సతీష్, విక్కీ, రాములమ్మ, అనిత తదితరులు పాల్గొన్నారు



ఇంటర్ నేషనల్ వైశ్య ఫెడరేషన్ తొర్రురు వారు నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం లొ పాల్గొని దయన్న గెలుపుకు మరింత బలం చేకూర్చే విధంగా వైశ్య సంఘము వారు కృషి చేయాలనీ పిలుపునిచ్చిన ఎర్రబెల్లి ట్రస్ట్ చైర్మన్ శ్రీమతి ఉషా దయాకర్ రావు.

# పకడ్బందీగా పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

**-జిల్లా ఎన్నికల అధికారిని, జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య**
**-రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



**వరంగల్, నవంబర్ 27, మనం న్యూస్ :** అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జిల్లాలో పకడ్బందిగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకొంటున్నామని జిల్లా ఎన్నికల అధికారిని, జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ముఖ్య ఎన్నికల అధికారులు రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో సమావేశం నిర్వహించి అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల ఏర్పాటు, ఈవిఎం యంత్రాల తరలింపు, కౌంటింగ్ ఏర్పాట్లు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ లకు పలు సూచనలు చేశారు. వీడియో సమావేశం అనంతరం జిల్లా ఎన్నికల అధికారిని, జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అధికారులతో సమావేశమై ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం పోలింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రిటర్నింగ్ అధికారి సైలెన్స్ పీరియడ్ లో పాటించాల్సిన నిబంధనలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు, అభ్యర్థులకు సమాచారం అందించాలని, ఇతర ప్రాంతాల నుంచి ప్రచారానికి వచ్చిన స్థానికేతరులు వెళ్లేలా చూడాలని అన్నారు. పోలింగ్ నిర్వహణకు డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను కట్టుదిట్టంగా ఏర్పాటు చేయాలని, విధులు నిర్వహించే పోలింగ్ సిబ్బందికి అవసరమైన ఏర్పాట్లు కల్పించాలని అన్నారు. పోలింగ్ అనంతరం పోలింగ్ కేంద్రాల నుంచి కౌంటింగ్ కేంద్రం (స్ట్రాంగ్ రూమ్ కు ఈవిఎం యంత్రాల తరలింపు కోసం అవసరమైన వాహనాలను సిద్ధం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఆర్ఓ లు షేక్ రిజ్వాన్ బాషా, అశ్విని తానాజీ వాఖెడే, కృష్ణవేణి ఆర్డీఓ వాసుచంద్ర, కలెక్టరేట్ పర్యవేక్షకులు విశ్వనారాయణ, సంభందిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మళ్ళీ బిఆర్ఎస్ వస్తే మన బతుకులు ఆగం

**-కాంగ్రెస్ ఓటు వేసి నన్ను గెలిపించండి**
**-అభ్యర్థి సింగపురం ఇందిర**



**లింగాల ఘనపురం, నవంబర్ 27, మనం న్యూస్ :** కేసీఆర్ మాటలు నమ్మి బిఆర్ఎస్ కు ఓటువేస్తే మన బ్రతుకులు తప్పకుండా ఆగం అవుతాయి అని కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిర అన్నారు. మండలంలోని వడ్డీచర్ల, నేలపోగుల గ్రామాలల్లో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళ అభ్యర్థిగా వచ్చాను, మహిళల తోడుగా ఉంటానని అన్నారు. నిరుద్యోగులను బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని, ఉద్యోగాలు రాక విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆమె ఆరోపణచేశారు, మన బ్రతుకులు మారాలంటే కాంగ్రెస్ ఓటు వేయాలని అన్నారు. సోనియా గాంధీ తెలంగాణా ఇచ్చిన తల్లి అని ఆమెను మనం మరిచిపోవద్దు అని, సోనియా గాంధీ దీవెనతో నేను వచ్చానని చెయ్యి గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించాలని ప్రజలను కోరారు, ఈ కార్యమంలో మండల అధ్యక్షులు కొల్లూరి శివకుమార్, గ్రామశాఖ అధ్యక్షులు జోగు పరుశరాములు,గైని ప్రవీణ్, జిల్లా అధ్యక్షులు పోరెడ్డి మల్లారెడ్డి, బిట్ల బాబు, మండల కోర్డినేటర్ సదానందం, ప్రచారకార్యదర్శి నీలం మోహన్, నేలపోగుల ఎంపిటిసి గుగ్గిల నర్సయ్య, మహిళా మండల అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి, వార్డు మెంబర్ కొల్లూరి స్వాతి, ఉప సర్పంచ్ వెంకటేశ్వర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# అధికారంలోకి వస్తుంది.. 6గ్యారెంటీలను ఇస్తుంది

**జఫర్‌గడ్, నవంబర్ 27, మనం న్యూస్ :** జఫర్‌గడ్ మండల కేంద్రంలో రచ్చబండ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర సోమవారం పాల్గొన్నారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళలు మాట్లాడుతూ నాయకులు ఇప్పటివరకు ఏమి పట్టించుకోలేదని, మాకు ఇండ్లు కట్టేయలేదని, రైతు రుణమాఫీ ఇంకా కాలేదని 30 గుంటలు ఎకరం రెండెకరాలు ఉన్న రైతుల పరిస్థితి మరి అధ్వానంగా ఉంది అని గ్రామానికి డబుల్ రోడ్లు నిర్మించాలని, పక్క ఇల్లు కట్టేయాలని, సైడ్ కాలువలు, డిగ్రీలు చదివిన విద్యార్థులు ఆటోలు నడుపుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం స్టేషన్ గన్‌పూర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర మాట్లాడుతూ



కడియం శ్రీహరి 2018 లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపియండి ఈ జఫర్గడ్ మండలాన్ని వరంగల్లో కలుపుతానని హామీ ఇచ్చి ఇప్పటివరకు కూడా నెరవేర్చకుండా ఈ మండలంలో ఎలా ఓట్లు అడుగుతున్నారు ఏవైనా ప్రత్యేక నిధులతో ఒక ప్రభుత్వ వైద్యశాల గాని ప్రభుత్వ పాఠశాలలను అప్గ్రేట్ చేయడం గాని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టడం కానీ ఇలాంటి అభివృద్ధి పనులు చేయలేకపోవడం చాలా విడ్డూరంగా ఉంది ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఏకకాలంలో రైతు రుణమాఫీ చేసింది కానీ నేటి కేసీఆర్ ప్రభుత్వం 9 సంవత్సరాలు గడిచిన ఒక రైతులుకు పూర్తిగా రుణమాఫీ చేసిన దాఖలు లేవు కొత్తగా రుణాలు ఇచ్చిన సందర్భం లేదు ఆనాడు రైతులకు సబ్సిడీ కింద ఎరువులు వ్యవసాయ పనిముట్లు డ్రిప్ పైపులు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుంది 2018 ఎన్నికలలో నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తానని చెప్పిన కేసీఆర్ ఈరోజు వరకు కూడా ఒక్క నిరుద్యోగి కూడా ఒక రూపాయి కూడా ఇచ్చిన సందర్భం లేదు ఈ కేసీఆర్ కనీసం ఉద్యోగాలన కూడా భర్తీ చేయలేక పేపర్లను లీక్ చేస్తూ విద్యార్థుల జీవితాలతోటి చెలగాటమాడుతున్న ఈ కేసీఆర్ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇవ్వడం జరిగినదిమీకు తప్పకుండా సాగునీరు ఈ గ్రామానికి అందేలా చూస్తానని అన్ని హామీలు నెరవేరుస్తానని చెప్పారు.